

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 14 జనవరి 2026 పేజీలు 8


# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల, బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం అయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు.మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు , సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని ? ఇన్ పేషెంట్లు? ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, టాయిలెట్స్ ప్రతిరోజు శుభ్రపరచాలని, వెయిటింగ్ హాలు కు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు. ధ్రువపత్రానికై యూ డి ఐ డి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైదమ్మ ,తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని?ఏ రోజు స్లాట్ ఇచ్చారని? యు డి ఐడి లో ధ్రువపత్రాల జారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చేయడం ఉందని యు డి ఐ డి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని,రోజు రెండుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయా లని నిర్వాహకులను ఆదేశించారు. (మిగతా వార్త 2వ పేజీలో)

# వచ్చే విద్యా సంవత్సరం యంగ్ ఇండియా పాఠశాల పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** వచ్చే విద్యా సంవత్సరం నాటికి నల్గొండ ఎస్ఎల్ బిసీ వద్ద చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల అకడమిక్ బ్లాక్ ,తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఎస్ఎల్ బి సి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్క రోజు కూడా పనులు ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్ ,తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ ను ఆదేశించారు. ఇందుకుగాను టైం షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని నిర్దేశించిన సమయం ప్రకారం పనులు పూర్తి చేయాలని ,ప్రతి 15 రోజులకు ఒకసారి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, భవనానికి బీటలు రావడం ,నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్మాణాలు పూర్తయినట్లుగా నిధులు సైతం విడుదల చేస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి (మిగతా వార్త 2వ పేజీలో)

## సంచలనాత్మక కథనాలకు కేంద్ర బిందువు

# సూర్య జాతీయ దినపత్రిక

**ప్రజా సమస్య లను వెలికితీయడంలో ముందు నిలిస్తున్న పత్రిక**
**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కె నరసింహా**



**సూర్యాపేట, మేజర్ న్యూస్:** సంచలనాత్మాక కథనాలకు కేంద్ర బిందువు సూర్య జాతీయ దినపత్రిక అని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ కె నరసింహ లు అన్నారు. మంగళవారం సూర్య పత్రిక నూతన క్యాలండర్ లను జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు.నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు వెలికి తీసి వార్త రూపంలో ప్రచురించి అధికారుల దృష్టి తీసుకోచ్చి పరిష్కారం చూపడంలో ముందుంటుందన్నారు. ప్రస్తుతం సమా జంలో సూర్య పత్రిక అటు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటు ముందుకు సాగుతుందన్నారు,.కార్యక్రమం లో సూర్య రిపోర్టర్లు రవి, సతీష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత.. ఇది మనందరి బాధ్యత

## అరైవ్ - ఎలైవ్‌నిరంతర రోడ్డు భద్రత ఉద్యమం: ఎస్పీ కె. నరసింహా



**సూర్యాపేట క్రైమ్, మేజర్ న్యూస్ :**సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరణ ఫ్యాన్సీ మర్చంట్ నందు నిర్వహించిన రోడ్డు భద్రత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కే నరసింహ ఐపీఎస్ హాజరై అరైవ్‌బిఎలైవ్. (సురక్షిత గమ్యం సజీవ ప్రయా ణం) అనేది కేవలం ఒక్కరోజు కార్యక్రమం కాదని, నిరంతర సామాజిక రోడ్డు భద్రత కార్యక్రమం అని. ఇది ఒక ఉద్యమం అని అరైవ్ - ఎలైవ్ కార్యక్రమాన్ని కే నరసింహ ప్రారంభించి ప్రసంగించారు. భద్రత పట్ల ప్రతి పౌరుడు,ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పౌరులు బాధ్యతగా ఉండడం,ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యాలను, చేరుకోవడం లక్ష్యంగా రాష్ట్ర డిజిపి ఆధ్వర్యంలో అరైవ్- ఎలైవ్‌అనేకార్యక్రమం ప్రారంభించడం జరిగిందని ఇది ఈరోజు జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రతి కాలనీలో ప్రతి మండలంలో పోలీసులు పౌరుల భాగస్వామ్యంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత పట్ల పౌరులకు విస్తృత అవగాహన కల్పించి రోడ్డు ప్రమాదాల నివారణ కోసం కృషి చేస్తామని అన్నారు. డిపెన్సివ్ డ్రైవింగ్ ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు అని సూచించారు, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూటికి నూరు శాతం అరికట్టవచ్చని వ్యక్తం చేశారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా, వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలని, రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారి పట్ల రాజీలేని కఠినచర్యలు ఉంటాయని హెచ్చరించారు.రహదారినియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను ‘రహవీర్ణ (రహదారి హీరో) అని ఆయన అభివర్ణించారు. జిల్లాలోని ప్రతి గ్రామంలో ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామనిఎస్పీ అన్నారు. కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, ఇంచార్జీ ఆర్టీవో జయప్రకాష్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఆర్టిసి డిఎం సునీత, జిల్లా ఆస్పత్రి ఆర్ఎంఓ గీతావాణి, ఆర్ఐఓ ప్రశాంతి, ఎస్ఐ లు సాయిరాం, ఏడుకొండలు, మహేందర్, ఐలయ్య, వెంకన్న సిబ్బంది ఉన్నారు.

# సురక్షిత గమ్యం - సజీవ ప్రయాణంపై ప్రజలకు అవగాహన



**మునగాల మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ (ఐపీఎస్) ఆదేశాల మేరకు మునగాల మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా 'అరైవ్ -ఎలైవ్ణ (సురక్షిత గమ్యం -సజీవ ప్రయాణం) రోడ్డు భద్రత మహా ఉద్యమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ కళా బృందం సహకారంతో ప్రజలకు అవగాహన కల్పిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ,'అరైవ్ -- ఎలైవ్ణ అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదని, ఇది ఒక నిరంతర సామాజిక ఉద్యమమని తెలిపారు. రోడ్డు భద్రత పట్ల ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం, ప్రతి కాలనీ, ప్రతి మండలంలో పోలీసులు-పౌరుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నామని వెల్లడించారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తే ప్రమాదాలను నూరుపాళ్లుగా అరికట్టవచ్చని తెలిపారు. వాహన చోదకుల నిర్లక్ష్యమే ప్రాణాంతకమవుతోందని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు మాత్రమే కాకుండా వెనుక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, లేనిపక్షంలో కఠిన జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీటు బెల్ట్ ధరించాలన్నారు. రాంగ్ రూట్ డ్రైవింగ్, ఓవర్ లోడింగ్ మృత్యువుకు ఆహ్వానం పలకడమేనని పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనం నడిపేవారిపై రాజీలేని చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రహదారి నియమాలు పాటించి ఇతరులకు ఆదర్శంగా నిలిచే పౌరులను 'రహవీర్ణలుగాఅభివర్ణించారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, విద్యార్థులు, యువకులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొక్కిరేణి గ్రామ సర్పంచ్ దాసరి శ్రీను,తిమ్మారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ కోల్లపూడి కనకయ్య,గణపారం గ్రామ సర్పంచ్ అమరబోయిన మట్టయ్య,మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు,ఉప సర్పంచ్ నందిగామ సుశీల,నందిగామ సైదులు, జాన్సీ లక్ష్మి,పోలీస్ సిబ్బందిహెడ్‌కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ,కానిస్టేబుళ్లు కొండల్,శివ, పోలీస్ కళా బృందంసభ్యులుపాల్గొని కార్యక్రమాన్నివిజయవంతం చేశారు.

## ధరావత్ బాలాజీ మృతి బాధాకరం

**మునగాల, మేజర్ న్యూస్ :**మండలం పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ధరావత్ బాలాజీ అకాల మరణం చెందడం పట్ల కోదాడ మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రవిచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాలాజీ మృతదేహానికి ఆయన నివాళులు మంగళవారం అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో మనోధైర్యం చేకూరుస్తూ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. బాలాజీ పార్టీ బలోపేతానికి, ప్రజాసేవకు చేసిన కృషిని ఈ సందర్భంగా బొల్లం మల్లయ్య యాదవ్ స్మరించుకున్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు దేవుడుశక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఏ గజ్జల శ్రీకాంత్ రెడ్డి అన్నారు మంగళవారం పాల్వాయి గ్రామపంచాయతీలో సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో గృహ జ్యోతి పథకం కింద ఉచితంగా లబ్ధి పొందిన లబ్ధిదారులకు గృహజ్యోతి హామీ పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో గురు జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించి పేద ప్రజల బతుకులు వెలుగులు నింపిందని ప్రతి నెల విద్యుత్ కోసం ఖర్చు చేసే డబ్బులను పిల్లల చదువుకు ఆరోగ్యానికి కుటుంబ అవసరాలకు వినియోగించుకోవచ్చు అన్నారు పేదప్రజలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వమే నేరుగా సంస్థలకు చెల్లిస్తుందని అన్నారు ఇప్పటివరకు గ్రామంలో విద్యుత్ బిల్లు చెల్లించుతున్నటువంటి వారు వారి యొక్క కరెంట్ బిల్లు ఆధార్ కార్డు ను సంబంధిత అధికారులకు అందజేసి గృహజ్యోతి పథకాని పొందవచ్చున న్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ అనిల్ రెడ్డి ఆపరేటర్లు ఎం ప్రసాద్ ఆంజనేయులు గిరి యాదయ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓపి ,ఫిజియో థెరపీ విభాగాలను తనిఖీ చేశారు. అలాగే ఫిజియోథెరపీ కోసమై వచ్చిన హుజూర్నగర్ సమీపంలోని కాల్వపల్లి కి చెందిన నాగయ్యతో మాట్లాడరు. బిపి ఎక్కువగా ఉందని, పక్షవాతం లక్షణాలు ఉన్నందువల్ల ఆసుపత్రికి వచ్చానని చెప్పగా ఎప్పటికప్పుడు బీపీ తెలుసుకోవాలని, పక్షవాతం వంటివి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, తాగుడు వంటివి మానేయాలని, మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రి క్యాంటీన్ ను తనిఖీ చేసి అక్కడ ఉద్యోగులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను, అవుట్సోర్సింగ్ సిబ్బంది హాజరు నుపరిశీలించారు. క్యాంటీన్ ద్వారా రోగులకు,డాక్టర్లకు అందిస్తున్న భోజనం పై వాకబు చేశారు . కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు,సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహారావును ఆదేశించారు. కాగా క్యాంటీన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సూపరింటీండెంట్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటీండెంట్ నేత నరసింహారావు డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

## వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా పాఠశాల పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



కాంపౌండ్ వాల్ తోపాటు, పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తం భద్రతగా ఉండేలా చూసుకోవాలని ఈ ఈ ని ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్రెసిడెన్షియల్ పాఠ శాల పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈఇ బాల ప్రసాద్ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను జిల్లా కలెక్టర్ కు మ్యాప్ ద్వారా పాఠశాల బ్లాక్ లు, డార్మెటరీ, తరగతి గదులు, ప్రిన్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ తదితర అన్ని వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,నల్గొండ తహసిల్దార్ పరశురాం, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## క్రీడాకారునికి ప్రోత్సాహకంగా ఆర్థిక సహాయం



**మునగాల మేజర్ న్యూస్ :**ఆల్ ఇండియా సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ,ఎస్ పి అర్ టీ యూ యూనివర్సిటీ నుండి క్రికెట్ కు సెలెక్ట్ అయినా మునగాల గ్రామానికి చెందిన జక్కుల వినోద్ తండ్రి గురుమూర్తి నీ మంగళవారం సన్మానించిన మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్. అనంతరం ఆయన కు నల్లపాటి శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా 11 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జక్కుల వినోద్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం చేసిన శ్రీరామ్ ఫౌండేషన్,మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామపంచాయతీకి బీరువా బహుకరణ



**మునగాల, మేజర్ న్యూస్ :** జగన్నాథపురం గ్రామపంచాయతీకి బీరువా బహుకరణదాత తెలంగాణగళం రిపోర్టర్. షేక్ మీరా. వారియొక్క తమ్ముడు జ్ఞాపకార్థం మంగళవారం గ్రామపంచాయతీకిబహుకరించారు వారి యొక్క పాప బర్త్డే దృష్టిలో పెట్టుకుని బర్త్డే కేక్ కట్ చేయించి గ్రామ పంచాయతీకి బహుకరించారు కేక్ కట్ చేయించడం జరిగినది గ్రామ సర్పంచ్ . బొల్లం.యమునా. లింగరాజు. ఉప సర్పంచ్. మద్దనాల మల్లికార్జున్. మాజీ సర్పంచ్ వీరబోయిన వెంకన్న. వార్డు నెంబర్లు. పత్రిక మిత్రులు. గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

## మునగాలలో సీఎం కప్-2026 టార్చ్ ర్యాలీ



**మునగాల, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీ నుంచి 15వ తేదీ వరకు జిల్లాల వ్యాప్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్--2026 కార్యక్రమంలో భాగంగా క్రీడాజ్యోతి టార్చ్ ర్యాలీని మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మునగాల మండల క్రీడా శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు టార్చ్ ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని మునగాల గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ, క్రీడలను మరియు క్రీడాకారులను ప్రోత్స హించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎంస్ కప్--2026 ఒక చక్కటి కార్యక్రమమని తెలిపారు. ఈ పోటీల ద్వారా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు క్రీడాకారుల ప్రతిభను వెలికితీసి మంచి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ మినిస్టర్స్ కప్--2026ను విజయవంతం చేయాలని కోరారు. అధికారులు మాట్లాడుతూ, మండల, నియోజకవర్గ, రాష్ట్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు అందరూ స్పందించి క్రీడాకారులను ప్రోత్సహించి, వారు ఉన్నత స్థాయి క్రీడలకు వెళ్లేలా సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా గాయపడిన వారికి తక్షణమే సహాయం చేయాలని కోరారు. ప్రమాదం జరిగిన తొలి గంటను గోల్డెన్ అవర్గా పరిగణించి, ఆ సమయంలో సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం మహవీర్ అవార్డుతో పాటు రూ. 25,000 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవి సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



సూర్యాపేట టౌన్ మేజర్ న్యూస్: శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతామూర్తులతో రూపొందించిన క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా బతుకమ్మ పాటల పుస్తకం తో పాటు, భక్తి మాల పుస్తకము రూపొందించినట్లు తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో ఆసక్తి గల వారు సభ్యులుగా చేరవచ్చు అన్నారు. 9 సంవ త్సరముల క్రితం పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి) తప్పి అనిల్ కుమార్ వీరవెల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్, వాసా చంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ,చల్లా శశిధర్,కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్,గోళ్ళ శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# సృజనాత్మకతను వెలికి తీసేందుకే ముగ్గుల పోటీలు



**మిర్యాలగూడ మేజర్ న్యూస్:** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని మాడ్గులపల్లి, వేములపల్లి మండలాలలోని వివిధ గ్రామాలలో ప్రజా సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు దోహదపడతాయని మాడ్గులపల్లి ఎంపీడీఓ వంశీధర్, వేములపల్లి ఎస్ఐ వెంకటేశ్వర్లు లు అన్నారు.

**మాడ్గులపల్లిమండలకేంద్రంలో..**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలునిర్వహించడం జరిగింది . ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు ఎంపీడీఓ వంశీధర్ గబహుమతులుఅందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ ఐ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లెంల శ్రీకర్ స్థానిక గ్రామపంచాయతీ 7వ వార్డు మెంబర్ గవ్వ రవీందర్ రెడ్డి, రైతు సంఘంమండలకార్యదర్శి దేవిరెడ్డి మల్లారెడ్డి, కట్టా ఎస్ అన్నారెడ్డి, చింతకుంట్లసైదిరెడ్డి, రవి,మధు, భార్గవ్,ప్రాణుష, మమత, సౌజన్య, వసంత, కావేరీ,తదితరులుపాల్గొన్నారు.

**వేములపల్లి మండల కేంద్రంలో..**

వేములపల్లిమండల కేంద్రంలోని హరిజనవాడనాంచారమ్మగుడిఆవరణలో దళిత జర్నలస్టు ల పోరం జిల్లా అధ్యక్షుడు పుట్టల జానయ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్బంగా మీరు వహించిన ముగ్గుల పోటీలను ఎస్ఐ వెంకటేశ్వర్లు స్థానిక గ్రామపంచాయతీ సర్పంచ్ పుట్టల సందీప్, మాజీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, పిఎసిఎస్ తాజా మాజీ చైర్మన్ జడ రాములు యాదవ్ లతో కలిసి ప్రారంభించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు.ఈకార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి, పుట్టల సైదులు, ఏబీఆర్ యూత్ మాజీ అధ్యక్షులు పుట్టల అనిల్, పెదమాం వినోద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు బొంగర్ల వినోద్,వలపట్ల రమేష్,దైద శ్రీకాంత్, కిరణ్, దైద పిచ్చయ్య , తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత విద్యుత్ పత్రాల పంపిణీ



**మునుగోడు,మేజర్ న్యూస్:** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కోతులారం సర్పంచ్ జాల జంగయ్య యాదవ్ అన్నారు.మంగళవారం మండలంలోని కోతులారం గ్రామంలో గృహ జ్యోతి పథకం ద్వారా మంజూరు అయిన ఉచిత విద్యుత్ పత్రాలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల్లో భాగంగా గృహ జ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ప్రతి కుటుంబానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నారు. వినియోగించిన విద్యుత్‌కు సంబంధించిన బిల్లును ప్రభుత్వం నేరుగా విద్యుత్ సంస్థలకు చెల్లించడంతో ప్రజలకు ఆర్థిక భారం లేకుండా సౌకర్యం కల్పిస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నూతన సంవత్సరం మరియు సంక్రాంతి శుభాకాంక్షలు అని మంజూరి పత్రంలో పేర్కొన్న విషయాన్ని మహిళలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుల్లిశంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఏపూరి యాదయ్య, మాజీ సర్పంచ్ పందుల పూలమ్మ అంజయ్య, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక సూర్య పత్రిక



**పెన్ పహాడ్,మేజర్ న్యూస్:** ప్రజల గొంతుక సూర్య పత్రిక అని పెన్ పహాడ్ ఎంపీడీవో జానయ్య, తహసిల్దార్ లాలూ నాయక్, ఎస్సై గోపికృష్ణ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను మండల రిపోర్టర్ పాలకూరి రవితో కలిసి ఆవిష్కరించి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైందని ,ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీసి ప్రభుత్వాల దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకురావడంలో పత్రికల పాత్ర గణనీయంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సూర్య దినపత్రిక కార్మికుల,కర్షకుల,మహిళల, విద్యార్థుల సమస్యలపై చేసే ప్రజా ఉద్యమాలను,ప్రభుత్వం దృష్టికి అధికారులకు తెలిసే విధంగా కథనాలు ప్రచురిస్తూ..కల్పిత కథనాలకు చోటు లేకుండా వాస్తవాలతో వార్తలు రాయడంలో సూర్య పత్రిక రిపోర్టర్లు ముందున్నారని తెలిపారు.అదే విధంగా పత్రికా సిబ్బందికి తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ నూతన సంవత్సర,సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపిఎం అంజయ్య, ఏపీవో రవి తదితర కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా మహోత్సవంలో క్రీడాకారులు పేర్లు నమోదు



**మునుగోడు,మేజర్ న్యూస్:** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపు మేరకు మంగళవారం మండల అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రం అంబేద్కర్ చౌరస్తా వద్ద మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారుల నుంచి కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ ,టీముల వారీగా స్వీకరించారు. ఈ సందర్భంగా యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య,జిల్లా నాయకులు బొలుగురి రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య, సీనియర్ నాయకులు కర్నాటి యాదయ్య, మండల కార్యదర్శి దాం విష్ణు, జీడిమెట్ల జానీ, యువ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడిగ స్వామి, యువ నాయకులు బీసం కృష్ణ యాదవ్, పెరుమాళ్ళ శ్రీరామ్, వార్డు సభ్యులు వనం విజయ్ బుడిగపాక రవి, నందిపాటి శంకర్, బొజ్జ రాములు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో సీఎం కప్ ప్రచార ర్యాలీ



గరిడేపల్లి, మేజర్ న్యూస్ః మండల కేంద్రమైన గరిడేపల్లి లో మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి కప్ - 2026 రెండవ విడత క్రీడా పోటీలకు అధికారుల ఆధ్వర్యంలో ప్రచార ర్యాలీ నిర్వహించారు. జనవరి 17 నుంచి గ్రామ పంచాయతీ స్థాయిలో పోటీలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొని క్రీడాకారులు ఆన్లైన్లో రిజిస్టర్ చేసుకోవాలని అధికారులు కోరారు. అనంతరం మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, చివరగా ఫిబ్రవరి 19 నుంచి 26 వరకు రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. నైపుణ్యం గల క్రీడాకారులు, యువతీ యువకులు దుర్గా పాల్గొనాలని వారు కోరారు. 18 సంవత్సరాల నుండి 35 సంవత్సరాల లోపు ఉన్న వారంతా తన ప్రతిభను చాటుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో తహసిల్దార్ స్రవంతి, ఎంపీడీవో సరోజ, ఎస్సై చలి కంటి నరేష్, మండల విద్యాధికారి చత్రు నాయక్, త్రిపురం అంజన్ రెడ్డి, బండా నర్సిరెడ్డి, మేకపోతుల అఖిల్, చిరంజీవి, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఆర్ ఐ లు ప్రవీణ్, రాంబాబు, రెవెన్యూ కార్యాలయం అధికారులు తబ్రేజ్, జాన్ కాన్, గుండు సైదులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి



చిట్యాల, మేజర్ న్యూస్ఃప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్స్, విద్యుత్ సవరణ చట్టం,విబి జి రామ్ జీ చట్టం బిల్లు రద్దు చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు బొంతల చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు.చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో మంగళవారం నాడు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరశిస్తూ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరూరి శ్రీను,డివైయఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్,వివిధ ప్రజా సంఘాల నాయకులు పంది నరేష్,నెలికంటి నర్సింహా, నాతి కిరణ్,దేశబోయిన స్వరూప, సుర్కంటి మోహన్ రెడ్డి, అరూరి శంభయ్య, మామిడి రాములు, వెంకట్రామయ్య పాల్గొన్నారు.

# అవినీతిని వెలికితీయడంలో పత్రిక రంగం కీలక పాత్ర

**చింతపల్లి, మేజర్ న్యూస్:** ఫోర్త్ పిల్లరైనా పత్రికారంగం అవినీతిని వెలికితీయడంలో కీలకపాత్ర పోషిస్తుందని మదనాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి. శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన సూర్య దినపత్రిక నూతన సంవత్సర 2026 క్యాలెండర్ను ఆవిష్కరించి మాట్లాడారు. సూర్య దినపత్రిక అవినీతిపై ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తుందని శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ అధికారుల పనితీరు రాజకీయ నాయకుల అవినీతిని ఎప్పటికప్పుడు ఎండగడుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుత సమాజంలో పత్రికారంగం ప్రతిపక్ష పాత్ర పోషించాలని ఆయన సూచించారు. అవినీతి నాయకుల అధికారుల భరతం పట్టే పత్రికలలో సూర్య దినపత్రిక ఒకటని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.. ఉప సర్పంచ్ .ఆడపు.శేఖర్,జే.శివ, చాకలి శేరి పల్లి సర్పంచ్ మాచర్ల శ్రీశైలం , పంచాయతీ సెక్రటరీలు సుధా ,కవిత, పగడాల వెంకటయ్య, ఉడతల. శీను, సూర్య రిపోర్టర్ పోల.అశోక్ పాల్గొన్నారు. చాకలి శేరిపెల్లి గ్రామం లో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీశైలం మాట్లాడుతూ మూడు రోజులపాటు వివిధ జట్లతో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉప సర్పంచ్ పి వెంకటయ్య, గ్రామ పెద్దలు మల్లయ్య , ఉడతల.శీను, ఆకుల .శీను, వార్డు నెంబర్లు వెంకటయ్య, క్రికెట్ల జట్ల సభ్యులు, గ్రామస్తులు, ఉన్నారు.



## గ్రామస్తుల దాహార్తిని తీర్చిన సర్పంచ్



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్,గ్రామ పాలకమండలి ఆధ్వర్యంలో నూతనంగా నాలుగు బోర్లను వేయించడంతో పాటు గ్రామంలోని రెండు ఓవర్ హెడ్ ట్యాంకులకు పైపులైన్లను ఏర్పాటు చేసి గ్రామస్తుల దాహార్తిని తీర్చారు. గత కొన్ని నెలల నుండి గల మంచినీటి కష్టాలను తొలగించి సంక్రాంతి పండుగ జరుపుకుంటున్న శుభ తరుణంలో ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని అందించిన సర్పంచ్,పాలక మండలి సభ్యులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా సంక్రాంతి సంబరాలు



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామంలో సర్పంచ్ కూనూరు సాయికుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముత్యాల ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలకు ముగ్గుల పోటీలు గ్రామ సర్పంచ్ ప్రారంభించారు. ఉత్తమముగ్గులు వేసిన వారికి, ప్రథమ, ద్వితీయ, తృతియ బహుమతులు ఇచ్చారు. పోటీలో పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇచ్చారు, అంగరంగ వైభవంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, గంగిరెద్దులతో విన్యాసాలు, హరిదాస్ విన్యాసాలు, బోగిమంటలు వేసి సంక్రాంతి సంబరాలు నిర్వహించారు, అనంతరం ప్రథమ బహుమతి పొందిన ఏ ఎం ఎస్ రెడ్డి 5116 నగదు బహుమతి గెలుపొందారు, ద్వితీయ బహుమతి పొందిన గోగు అండాలు 2116 రూపాయలు నగదు బహుమతి దక్కించుకున్నారు, తృతీయ బహుమతి 1016 రూపాయల నగదు బహుమతి, బద్దులమధులిక,దక్కించుకున్నారు. కన్సోలేషన్ బహుమతులు, రాపోలు భాగ్య 1016 రూపాయల నగదుబహుమతి దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భోగారం తాజా మాజీ సర్పంచ్ అంతటి పద్మ రమేష్ గౌడ్ ఉపసర్పంచ్ బైకాని ఉమామహేష్ యాదవ్ పంచాయతీ కార్యదర్శి అయ్యప్ప రెడ్డి, వార్డు మెంబర్స్ గోగు ప్రమీల రమేష్ యాదవ్, మేడి ఆంజనేయులు దేవి, నేరటి మానస సురేష్ యాదవ్, కడారి పావని పాపయ్య, గోగుసురేష్ ,వనం అండాలుయాదగిరి,మహిళాసంఘాల అధ్యక్షురాలు, పబ్బు జ్యోతి, వి బి కే భోగ సంధ్య, అంతటి ధనమ్మ, గోగు లలిత, గ్రామ మహిళలు యువతులు యువకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదుర్గా దేవి ఆలయం వద్ద సంక్రాంతి సంబరాలు



**చిట్యాల, మేజర్ న్యూస్:** చిట్యాల కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మన సంస్కృతి సంప్రదాయాల కు ప్రతిరూపాలైన భోగి మంటలు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు మంగళవారం ప్రదర్శించారు. పట్టణ చరిత్రలో తొలిసారిగా ఆలయ కమిటీ ఛైర్మెన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు విచ్చేసి సంబరాల్లో పాలుపంచుకున్నారు. ముందుగా స్థానిక శివాలయంలో పూజలు చేసిన అనంతరం సన్నాయి, మేళతాళాల చప్పుడుతో కాగడా జ్యోతితో అమ్మవారి ఆలయం వద్దకు విచ్చేసి భోగి మంటలను వెలిగించారు. చైర్మన్, డైరెక్టర్లు, పట్టణవాసులు, మహిళలు ఉత్సాహంగా డీజే సాంగ్స్ తో నృత్యం చేశారు. హరిదాసు సందడి చేశాడు. మహిళలు చిన్నారులు హరిదాసుతో ఫోటోలు దిగి సంబరపడ్డారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, వరకాంతం నరసింహారెడ్డి, వనమా నిఖిల్ కుమార్, పట్టణ ప్రముఖులు పోకల దేవదాసు, జడల చిన్న మల్లయ్య, తెరేటుపల్లి హనుమంతు, పాటి మాధవరెడ్డి, వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపురి కృష్ణ, పందిరి రమేష్, గుండెబోయిన సైదులు, బొబ్బలి రామ్ రెడ్డి, బెల్లి సత్తయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, జిట్టా రవి, సిల్వేరు శేఖర్, బూర్గు కృష్ణయ్య, ఏళ్ల బయన్న, బుస శ్రీనివాస్, రాపోలు లక్ష్మయ్య, అల్లే శ్రీహరి, మధు, కుమ్మరి రవి పాల్గొన్నారు.

## సీఎం కప్ 2026 అవగాహన ర్యాలీ




**హుజూర్ నగర్ రూరల్,మేజర్ న్యూస్:** స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు సీఎం కప్ ఆటలకు సంబంధించి మంగళవారం అవగాహన ర్యాలీని నిర్వహించారు.సీఎం కప్ 2026 ర్యాలీని ఎంపీడీవో దేవిరెడ్డి సుమంత్ రెడ్డి ,ఎస్సై మోహన్ బాబు, ఎంపీఓ లావణ్య,సూపరిండెంట్ శ్రీనివాస్ రెడ్డి క్రీడా జెండాను ఊపి అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీయడం కొరకు ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిందని పేర్కొన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, పీఈటీలు,ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూ.10 వేలు ఆర్థిక సహాయం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గం వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన కొండ సైదమ్మఅనారోగ్యంతో ఇటీవల మృతిచెందడంజరిగింది. విషయం తెలుసుకున్న టీవీటి ఫౌండేషన్ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు చరవాణిలో మృతుల కుటుంబ సభ్యులను ప్రదర్శించి సంతాపం వ్యక్తం చేశారు. టివిటి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబానికి రూ.10 వేలునగదు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో టివిటి ఫౌండేషన్ సభ్యులు గ్రామ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఆమనగల్లు గ్రామంలోని తూర్పు బజారుకు చెందిన ఇమ్మడి వెంకటయ్య గత కొన్ని రోజుల క్రితం మృతి చెందడం జరిగింది. మృతుని కుటుంబానికి తూర్పు బజార్ సుతారి మేస్త్రి లు 25 కిలోల కేజీల బియ్యంతో పాటు రూ. 7000 నగదును ఆర్థిక సహ యంగా అందజేయడం జరిగింది. తమతో పాటు కలిసి పనిచేసిన సుతారి కార్మికుడు ఇమ్మడి వెంకటయ్య మృతితో కార్మికుని కుటుంబం కష్టాలలో ఉన్నప్పుడుమేమున్నామంటూ సుతారి మేస్త్రిలు ముందుకు రావడంకార్మికులఐక్యతకు సేవా గుణానికి నిదర్శనమని పలువురు ప్రశంసించారు. విపత్కర పరిస్థితుల్లో ఉన్న కుటుంబానికి చిన్నసాయం కొండంత అండగానిలుస్తుందని డబ్బుతో చనిపోయిన మనిషి ప్రాణాన్నితిరిగి తీసుకురాలేము. కానీ దుక్కెడు బాధతో కన్నీటి పర్వతం అవుతున్న కార్మికుని కష్టకాలంలో తోడుగా నిలిచిన ఆమనగల్లు సుతారి మేస్త్రిల ఔధార్యాన్ని పలువురి ప్రశంసలను పొందగా తోటి కార్మికుడిపైఉన్నమమకారంతోతోటి మనిషి కష్టాన్ని తన కష్టంగాభావించి మానవత్వం ఇంకా బ్రతికే ఉందని చాటి చెప్పిన సుతారి మేస్త్రీల సేవ గుణం మరువలేనిదని పలువురు ప్రశంసించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న ఎంతోమంది పేద ప్రజలకు వరం లాంటిదని నల్గగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మునుగోటి యాదగిరి అన్నారు. తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు సినిమా టోగ్రఫీశాఖలమంత్రికోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు నల్లగొండ నియోజకవర్గం మాడ్గులపల్లిమండలంఇందుగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గ్రామానికి చెందిన ఆలగడప సరిత, మల్లెల సోమలింగమ్మ, ఆవుల త్రివేణి, లకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లు జగన్ రెడ్డి గుడిపాటి శ్రీనివాస్ కట్టా శ్రీనివాస్ రెడ్డి, పందిరి కొండల్, పందిరి పృథ్వీరాజ్ ,కొడదల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ పాలకవర్గంకు సన్మానం



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** మండల పరిధి పంతంగి గ్రామ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన గ్రామపంచాయతీ పాలకవర్గం సర్పంచ్ కాకి శ్రీలత, ఉపసర్పంచ్ బోయ సదానందం తో పాటు గ్రామవార్డు సభ్యులకు ఎస్సి,ఎస్టీ ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు బోయ రాములు వారికి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్,వార్డు సభ్యులు సప్పిడి లింగారెడ్డి, సప్పిడి ప్రభాకర్ రెడ్డి, మాధగోని పరమేశ్వరి, బోయ హరిత,గుండె పురం ప్రతిభ, బండ శేఖర్, అంతటి సౌజన్య, గాడుదల శ్వేత, రత్నంశ్రీకాంత్,బొమ్మని రాజశేఖర్,బాతరాజు వెంకటేష్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిఫెన్సివ్ డ్రైవింగ్ తోనే రోడ్డు ప్రమాదాలకు చెక్..



**చివ్వేంల, మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలను భాగస్వామ్యం చేయడం తద్వారా రోడ్డు ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించడం రోడ్డు నియమ నిబంధన పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం లక్ష్యంగా జిల్లాలో అరైవ్ అలైవ్ అనే కార్యక్రమం ఒక రోడ్డు భద్రతా ఉద్యమంగా తీసుకోవడం దినిలో భాగంగానే మంగళవారం చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధి దురాజ్ పల్లి గ్రామం లో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తెలిపారు. దీనిలో భాగంగా స్థానిక ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇంటి నుండి బయలు దేరి మరల ఇంటికి సురక్షితంగా చేరుకోవాలని ప్రయాణ సమయంలో ముం దస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమాన్ని మండల పరిధిలో ఉద్యమంలా నిర్వహిస్తామని దీనిలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సిఐ కోరారు. ఈ సందర్భంగా ఎస్సై మహేశ్వరు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక ప్రణాళికతో పని చేస్తామని చివ్వెంల పరిధిలో జాతీయ రహదారులు ఉన్నాయని వాటిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకున్నామని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రణాళిక ప్రకారం కృషి చేస్తా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై మహేశ్వర్ ,అదనపు ఎస్ఐ కనకరత్నం, అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక యువత పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి



**మునుగోడు,మేజర్ న్యూస్:** క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢ త్వాన్ని పెంపొందిస్తాయని మునుగోడు ఎస్సై ఇరుగు రవి అన్నారు. మంగళ వారం మండలంలోని సింగారం గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్క రించుకొని పలువురు దాతల సహకారంతో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువతను ద్దేశించి మాట్లాడుతూ యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సన్మార్గంలో పయనిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గంతో పాటు గ్రామ పెద్దలు ఎస్ఐ ని సన్మానించారు. అనంతరం ఎస్ఐ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముగ్గుల పోటీలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబీబొద్దీన్ గ్రామ పోలీస్ ఆఫీసర్ బి.గౌతం, చండూర్ మార్కెట్ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఉప్పునూతలవేంకటేశ్వర్లు, కుంభం సురేందర్ రెడ్డి, వార్డు సభ్యులు పిట్టల శ్రావణ్ కుమార్, గుర్రాల సురేష్, కోడి అర్జున్ , కోడి చంద్రయ్య, క్రీడల నిర్వ హణ ఆర్డినేటర్ సోమగాని నవీన్, నేరటి బాలు, కుంభం భూపాల్ రెడ్డి , సోమగాని రమేష్, పోగుల ప్రకాష్, పిట్టల రఘు, గుంటుక వెంకటేష్, ఇంద్ల నాగరాజు, రావుల నరసింహ, పిట్టల వెంకట్, కోడి చంటి, రావుల మల్లేష్, ఆవనూరి శంకర్ ప్రసాద్, యువకులు పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:** దేశానికి వెన్నుముక రైతు, రైతాంగ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి శాసనసభ్యులు ఎమ్మెల్యే మందుల. సామెల్ అన్నారు. మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని రైతు వేదికలో సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మందుల సామెల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడ్డగూడూర్ మండలానికి చెందిన రైతులకు వ్యవసాయ యాంత్రిక పనిముట్లను రైతులకు పంపిణీ చేయడంతో పాటు , కళ్యాణ లక్ష్మీ పథకం కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతాంగ సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఉత్పాదకతను పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కళ్యాణ లక్ష్మీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వివరించారు. ప్రభుత్వ పథకాలు ప్రతి గ్రామస్థాయిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని ఆయన చెప్పారు. వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లు అడ్డగూడూరు మండలంలో తుప్పతి వరలక్ష్మి , చిత్తలూరి సోమయ్య , చంద్రమౌళి , ప్రశాంతు , నాగయ్య , అనీలు , రామ్మూర్తి , లక్ష్మీ నర్సు , సోనీ కి అదేవిధంగా పదిమందికి కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** పాలెం తండాలో మొదటిసారిగా ప్రీమియం క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నేనావత్ .లక్ష్మీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము గ్రామాలలో క్రీడాకారులకు ప్రత్యేక వసతులు కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూరి రమేష్ ,గ్రామ పెద్దలు దశరథ, లచ్చిరాం, శంకర్, కెసిఆర్ రమేష్, రాము, , వార్డు నెంబర్లు శ్రీశైలం, ఇరుజట్ల సభ్యులు, నిర్వాహకులు ఉన్నారు.

## బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుంది



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో బిజెపి ఒంటరిగానే పోటీ చేస్తుందని యాదగిరిగుట్ట బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రే ప్రవీణ్ స్పష్టం చేశారు. మంగళవారం యాదగిరిగుట్టలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ పార్టీకి బి.ఆర్.ఎస్ తో పొత్తు ఉంటుందని గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారం లో ఇలాంటి వాస్తవం లేదని అన్నారు. తమ పార్టీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని అన్నారు. బిజెపి యాదగిరిగుట్ట మున్సిపాలిటీలో ఒంటరిగానే పోటీ చేస్తుందని అన్నారు. 12 వార్డుల్లో బిజెపి తరఫున అభ్యర్థులను నిలుపుతామని ఆయన వివరించారు. అత్యధిక వార్డుల్లో తమ పార్టీ అభ్యర్థులే విజయం సాధించి యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ పదవిని కైవసం చేసుకుంటామని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా యాదగిరిగుట్టలో అనేక సమస్యలపై బిజెపి అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. అదేవిధంగా యాదగిరిగుట్టలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం యాదగిరిగుట్ట పట్టణ సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బిజెపి పార్టీని బిజెపి తరపున ఆయా వార్డుల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అదేవిధంగా బిజెపి జిల్లా కోశాధికారి కాదు అచ్చయ్య మాట్లాడుతూ జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో బిజెపి ఒంటరిగాని పోటీ చేస్తుందని తెలిపారు. ఏ పార్టీతో తమకు పొత్తు ఉండదని అన్నారు. జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలో బిజెపి ఘన విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆకుల చంద్రమౌళి ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ ,జిల్లా భానుచందర్ ,కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ ,పలుగుల సురేష్ ,సీనియర్ నాయకులు లెంకల పల్లి శ్రీనివాస్,బందరపు మల్లేష్ ,బోడ సురేష్ ,శివరాత్రి శ్రీశైలం ,ఆకుల దేవేందర్ ,వంశీ ,అనిల్ ,శివ, పాల్గొన్నారు.

## గ్రామంలో వీధిలైట్ల ఏర్పాటు



**నూతనకల్,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామ సర్పంచ్ పాండవుల లింగయ్య తన సొంత ఖర్చుల నుండి గ్రామంలో మంగళవారం వీధిలైట్లు ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పనకు తన వంతు కృషి చేస్తానని గ్రామ అభివృద్ధికి ప్రజలంతా భాగస్వాములై సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**అడ్డగూడూర్, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని డి రేపాక గ్రామంలో సోమవారం రైతు కూలి విద్యావంతుల సామాజిక చైతన్య సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా స్వామి వివేకానంద 163 వ జయంతిని పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ముక్కంల శ్రీకాంత్ యాదవ్ , ఉప సర్పంచ్ లింగారెడ్డి స్వామి వివేకా నంద చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ : యువకులు స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని రంగాలలో ముందుండాలని దేశాన్ని సరైన మార్గంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గొలుసుల ఉపేం దర్, హరీష్ , పురుషోత్తం, గణేష్, లింగమల్లు , కొమురమల్లు , అర్జున్ , కార్య నిర్వాహక వర్గం అధ్యక్షులు ముక్కంల శేఖర్ , ఉపాధ్యక్షులు లొడంగి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాచమల్ల మచ్చ గిరి , చిత్తలూరి నవీన్ , ముక్కంల హరీష్ , గొలుసుల ఉమేష్, రాపోలు రాజేష్, రవి ,విజయ్, నరేష్పాల్గొన్నారు.

## నాదేశం విశ్వ గురువుగా ఎదగాలి

## స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంపీ రఘునందన్ రావు.



చింతపల్లి, మేజర్ న్యూస్: నా దేశం విశ్వ గురువుగా ఎదగాలని భాజపా ఎంపీ ఎంపీ .రఘునం దన్ రావు అన్నారు. సోమవారం మాల్ వెంకటే శ్వర్ నగర్ లోని సాగర్ హైవే పై స్వామి వివేకా నంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు . భాజపా నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మాని చారు .ఈ కార్యక్రమంలో స్థానిక గోడకొండ్ల సర్పంచ్ కాశగోని .వెంక టయ్య, జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, భాజపా నాయకులు కనిగిరి . గోవర్ధన్ ,రాములు, అనిత, రామకృష్ణ ,కనిగిరి .గోవర్ధన్, రాము సాగర్, రాజేష్ సాగర్ , శ్రీనివాస్ రెడ్డి ,,లక్ష్మణ్ సాగర్,, గొట్టె. పర్వతాలు, దేరం గుల .రాజు ,మట్ట. జంగయ్య, వినీత్ , బాల రాజు , పల్లపు శీను , క్రాంతి, చింతపల్లి మండల భాజాప నాయకులు ,వివిధ మండలాల నుంచి వచ్చిన భాజపా నాయకులు , గోడకొండ్ల ఉన్నారు .

# వెంచర్ భూమిని అమ్ముకున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

## ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన అవంతిపురం గ్రామస్తులు



**మిర్యాలగూడ,మేజర్ న్యూస్:** వెంచర్ చేసినందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు గ్రామపంచాయతీకి ఇచ్చిన భూమిని అక్రమంగా అమ్ముకున్న మిర్యాలగూడ మండలం బాదలాపురం గ్రామపంచాయతీ మాజీ పంచాయతీ కార్యదర్శి పై శాఖపరమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ అవంతిపురం గ్రామస్తులు సోమవారం నల్లగొండలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ చంద్రశేఖర్ కు వినతి పత్రం అందజేశారు. 2014బి15 సంవత్సరంలో బాదలాపురం , అవంతిపురం ఉమ్మడి గ్రామపంచాయతీలో ఉన్న సమయంలో ఉన్న సమయంలో కోదాడ జడ్చర్ల రహదారి పక్కన బాధలాపురం గ్రామపంచాయతీ పరిధిలో సర్వేనెంబర్ 696,697,713,714,715,716, 717,718, 719 లలో మొత్తం 28 ఎకరాల వ్యవసాయ భూమిలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు వెంచర్ ను ఏర్పాటు చేశారని గ్రామస్తులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు గాను గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన 10% భూమి 2.32 ఎకరాలు ఇవ్వాల్సి ఉండగా అప్పటి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంచర్ యజమానులతో కుమ్మక్కై తక్కువ భూమిని గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయించి దాదాపు రూ. 70 లక్షల నుండి 80 లక్షల రూపాయల విలువ చేసే భూమిని ఇతరులకు పంచాయతీ కార్యదర్శి అమ్ముకుందని గ్రామస్తులు కలెక్టర్ చంద్రశేఖర్ కు ఫిర్యాదు అందజేశారు. ఈ విషయమై ఎప్పటినుండో జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేస్తున్నా విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు కలెక్టర్ చంద్రశేఖర్ దృష్టికి తీసుకొచ్చారు. విచారణ జరిపిన డిపిఓ బదిలీ అయ్యారని ఇప్పుడు కొత్తగా వచ్చిన డిపిఓ కూడా పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేస్తున్నాడని ఆరోపించారు. తక్షణమే బాధలాపురం గ్రామపంచాయతీ మాజీ కార్యదర్శి, ప్రస్తుతం అవంతిపురం గ్రామ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసు కోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో ఉప్పు తల్ల మహేష్, నాగటి సుధీర్, బత్తుల వీరస్వామి, పీ. కృష్ణ, వార్డు మెంబర్లు శివనేని లక్ష్మి, పురాణపు వెంకటేష్, నాయకులు రాగ అశోక్, నల్ల మేకల పద్మ, రాచూరి నాగయ్య తదితరులున్నారు.

## ప్రతిభావంతులకు మెరిట్ స్కాలర్‌షిప్స్



**ఆలేరు,మేజర్ న్యూస్:** సురేంద్రపురిలో కుందా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల మెరిట్ స్కాలర్షిప్ బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రతిభావంతమైన విద్యార్థులకు స్కాలర్షిప్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆలేరు కు చెందిన గవ్వల శ్రావణి,బరిగే మానస,కొమ్ము భువన,జిట్ట మణిధర్ లకు మెరిట్ స్కాలర్షిప్లు ప్రదానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ పూజారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా వారి భవిష్యత్తు మరింత ప్రకాశవంతంగా మారుతుందని తెలిపారు. విద్యారంగానికి కుందా ఫౌండేషన్ చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. స్కాలర్షిప్ పొందిన విద్యార్థులు కుందా ఫౌండేషన్ నిర్వాహకులకు, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

## మహిళ శక్తి పెట్రోల్ బంక్ కోసం స్థల పరిశీలన



**చౌటుప్పల్, మేజర్ న్యూస్:** తెలంగాణలో కోటి మంది మహిళలను సంఘటితం చేసి, వారందరినీ కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళాశక్తి మిషన్ -2025 పథకంలో భాగంగా చౌటుప్పల మండలంకు పెట్రోల్ బంక్ మంజూరయ్యింది. మంగళవారం మండల పరిధి దండు మల్కాపురం గ్రామ సర్వేనెంబర్ 486లో గల 20 గుంటల పెట్రోల్ బంకు కేటాయించిన స్థలాన్ని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మహిళలను అభివృద్ధి పథంలో నడవడం కోసమే పథక ఉద్దేశమని తెలిపారు. స్థానిక తాసిల్దార్ వీరబాయితో చర్చించి తక్షణమే దానికి సంబంధించిన ఫైల్ ని పంపాలని కోరారు. కార్యక్రమంలో డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్ ఐ రాంరెడ్డి ఏపీఎం యాదయ్య, మండల మహిళా సమైక్య కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం అందజేత



నూతనకల్, మేజర్ న్యూస్: మండల పరిధిలోని రామలింగాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మూరగుండ్ల సైదులు తండ్రి మూరగుండ్ల పెద్ద చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గాజుల తిరుమలరావు లు చెరొక 50 కేజీల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్,గ్రామ శాఖ అధ్యక్షులు మొగుళ్ల వెంకన్న, వార్డు సభ్యులు ఉప్పుల వీరస్వామి యాదవ్,సంగినేని సురేందర్,గోవర్ధన్,నాయకులు కర్ణాకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి,వీరమల్ల యాదగిరి,బండి అనిల్,మురళి,సంజీవరెడ్డి,పిట్టల లింగయ్య,సంపత్ మృతుని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం




**ఆలేరు,మేజర్ న్యూస్:** ఆలేరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఆలేరు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ పడాల శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆలేరు మున్సిపాలిటీలోని 12 వార్డుల అభ్యర్థులు, వార్డు వారీగా ఓటర్ల సంఖ్య,ఓటింగ్ వ్యూహంపై చర్చించామని తెలిపారు. అలాగే 12 వార్డులలో బీజేపీ ఆశావహుల సంఖ్య, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చ జరిపినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ జనరల్ సెక్రెటరీ సుంకరి సృజన్ కుమార్ గౌడ్,జిల్లా సెక్రెటరీలు ఎలగల వెంకటేష్,కామిటికారి కృష్ణ,జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్,పట్టణ ఉపాధ్యక్షుడు సుక్కరాజు,సీనియర్ నాయకులు కళ్లెం రాజు గౌడ్, బడుగు జాంగిర్, ఎలగందుల సురేష్, సముద్రాల శ్రీనివాస్, అయిలి సందీప్ గౌడ్, కంతుల శంకర్, పాశికంటి సంపత్, పేరపు ఆనంద్, మైదం భాస్కర్, సబ్బని సుభాష్, పాశికంటి శ్రీను, బీదని కొమురయ్య, ఎలగందుల రమేష్, అమృతం నరసింహులు, పడాల రాంబాబు,చిలువేరు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సూర్య పత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**చివ్వేంల,మేజర్ న్యూస్:** రెండు తెలుగు రాష్ట్రాల తెలుగు ప్రజల మన్ననలు పొంది ప్రజలకు ప్రభుత్వాల కు వారధిగా ఉంటూ సేవలు అందిస్తున్న సూర్య తెలుగు దిన పత్రిక క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సూర్య దిన పత్రిక తాసిల్దార్ చంద్రశేఖర్ సేతుల మీదుగ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. సూర్య తెలుగు దిన పత్రిక నేటికి 17 వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా వారి యజమానియానికి శుభాకాంక్షలు తెలిపారు. సూర్య తెలుగు దిన పత్రిక ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంత గానో కృషి చేస్తూ ప్రజల సమస్యల ప్రభుత్వనికి చేరవేస్తూ ప్రభు త్వానికి ప్రజలకు వారధిగా పని చేస్తూ సేవలు అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య తెలుగు దిన పత్రిక రిపోర్టర్ బొల్లికొండ సతీష్, ఆర్ఐ శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్వరావు,పెద్ది అంజయ్య పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ఆకు పూజ



**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** యాదాద్రిపుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రికొండ పై అను బంధ శివాలయంచెంతన ఉన్న క్షేత్ర పాలకుండు ఆంజనేయస్వామికి ఆకు పూజను ఘనంగా నిర్వహించారు. హనుమం తుడిని సింధూరంతో అలంకరించి అభిషే కించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయ స్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేధ్యంగా సమ ర్పించారు. ఈపూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 22,72,156/-

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు




**హాలియా,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల మండల పరిధిలోని యాచారం గ్రామపంచాయతీ నందు ఆర్థిక అక్షరాస్యత ప్రత్యేక అవగాహన సదస్సును అనుముల సీఎల్ ఎల్ బృందం రిజర్వు బ్యాంకు అఫ్ ఇండియా, యూనియన్ బ్యాంకు, వీడ్స్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు, గ్రామపంచాయతీ సర్పంచ్ , యూనియన్ బ్యాంక్ మేనేజర్ గార్లు మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష భీమ యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన, మరియు సైబర్ క్రైమ్స్, కేవైసీ ,నామిని గురించి అవగాహన కల్పించడం జరిగింది, అవగాహన కార్యక్రమానంతరము గ్రామ ప్రజలు ఇన్సూరెన్సులు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుందూరు స్వాతి రాజేందర్ రెడ్డి ,యూనియన్ బ్యాంక్ మేనేజర్ దయామని , ఐకెపి సీసీ సైదులు , గ్రామపంచాయతీ కార్యదర్శి సునీత , వీవోఏ లు సోమమ్మ, విజయలక్ష్మి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్లు ౹ా. కాశయ్య కె. పుల్లయ్య ఎం. సత్యనారాయణ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

సూర్య



# కరడు కట్టిన ఇద్దరు దోపి దొంగల అరెస్టు

## రెండు బైకులు, రెండు తులాల బంగారు చైను, సెల్ఫోన్ స్వాధీనం

## అడిషనల్ ఎస్పి జి. రమేష్




**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కరుడుగట్టిన ఇద్దరు దోపిడీ దొంగలను అరెస్టు చేసి వారి నుండి రెండు బైకులు రెండు తులాల బంగారు చైన్, సెల్ఫోన్ సాధనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పి జి .రమేష్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గోరంట్ల గ్రామానికి చెందిన గునిగంటి మహేష్, హైదరాబాద్ చంపాపేట్ కు చెందిన పాదరావత్ వినయ్ లను వాహనాలు తనిఖీ చేస్తుండగా కేతపల్లి వద్ద వారిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్టు తెలిపారు. 2012 నుండి 2018 లో పలు దొంగతనాలు కేసులలో నిందితులు పాల్గొన్నారు అని తెలిపారు. సరూర్నగర్, చైతన్యపురి, సూర్యాపేట, కుషాయిగూడ, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడినట్లు వెల్లడించారు. సిటీలో దొంగతనాలు చేస్తే పోలీసు వారు పట్టుకుంటారేమో అని అనుమానంతో గ్రామీణ ప్రాంతాలలో దొంగతనాలు చేసి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో నవంబర్ 28 రాత్రి నగరికల్ పట్టణం ఇనుపాముల గ్రామ శివారులో కత్తితో బెది రించి మెడలో ఉన్న పుస్తెలతాడు, చెవి దిద్దులుగా తీసుకొని పారిపోయారని చెప్పారు. దొంగిలించిన సొమ్మును గునుగంటి మహేష్, అతను స్నేహితుడైన వినయ్ లు దొంగిలించిన సొమ్మును అమ్ముటకు వెళుచుండగా కొర్లపాడు టోల్ ప్లాంట్ వద్ద పట్టుబడి చేసి వారి వద్ద నుండి పుస్తెలతాడు రెండు మోటార్ సైకిల్ సెల్ఫోలు సాధన పరచుకొని అరెస్టు చేసి రిమైండర్ పంపినట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో నల్గొండడిఎస్పి కొలను. శివరాంరెడ్డి,శాలిగౌరారం సిసిఎస్ సీఐ చంద్రశేఖర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, పాల్గొన్నారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీస్ సిబ్బందిని అడిషనల్ ఎలా ఎస్పి అభినందించారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల స్థల పరిశీలన చేసిన కలెక్టర్



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల పరిధిలో కోల్ ముంతల్ పహాడ్ గ్రామ శివారులో సర్వేనెంబర్ 202లో ఇంటగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మించడానికి స్థలాన్ని పరిశీలించుటకు మంగళవారం జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ విజిట్ చేసి పరిశీలించారు. గతంలోనే జిల్లా కలెక్టర్ ఈ స్థలాన్ని సూచనప్రాయంగా పరిశీలించి ఉన్నత అధికారులకు రిఫర్ చేసిన విషయం అందరికీ తెలిసినదే. అయినప్పటికీ మరో సారి జిల్లా కలెక్టర్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల కోసం ప్రత్యేక చొరవతో స్థలాన్ని మొత్తం వివరాలను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వే నెంబర్ లో ఉన్న మొత్తం భూమిని సైతం రికార్డులు పరిశీలించాలని, పాఠశాలకు కావలసిన భూమిని సర్వే చేసి ఉంచాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. కలెక్టర్ తో దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, కొండమల్లేపల్లి తహసిల్దార్ నరేందర్, ఆర్ ఐ శ్రీనివాస్, సర్వేర్ విజయలక్ష్మి సైతం ఉన్నారు.

## కోడి పందాలు, జూదం నిర్వహించవద్దు




**సూర్యాపేట క్రైం, మేజర్ న్యూస్:** సూర్యాపేట సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా పోలీసు శాఖ తరపున జిల్లా ఎస్పీ నరసింహ జిల్లా ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి పండుగ కుటుంబ సభ్యులతోకలిసి వైభవంగా మూడు రోజులు భోగి, సంక్రాంతి ,కనుమ పండుగను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని తెలిపారు.కోడిపందాలు నిర్వహణపై పూర్తి నిషేధమని దీనిపై పోలీసు నిఘా ఉన్నది అన్నారు. కోడిపందాలు, జోధాలు నిర్వహించిన , ఆడినవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ,సంప్రదాయ పద్ధతిలో క్రీడా పోటీల నిర్వహణ ముగ్గుల పోటీల నిర్వహణ సమయంలో యువత ఆదర్శంగా ఉండాలి..ఎవరు గొడవలు పెట్టుకోకూడదు అని అన్నారు. అపరిచితులు ఎవరైనా అడ్రస్ అడుగుతూ మెడలో బంగారు ఆభరణాలు దొంగత నాలు చేసే అవకాశం ఉంది. ఇలాంటి వారి పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలి, బయట ముగ్గులు వేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలి అని ఎస్పీ నరసింహ ఐపీఎస్ కోరారు.

## ట్రాపిక్ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది



**నాగారం, మేజర్ న్యూస్:** ప్రయాణ సమయంలో ట్రాపిక్ నిబంధనలు పాటించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉంది అని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా లో రోడ్ భద్రత మసోత్సవాల లో భాగంగా అధికారులకు ప్రజా ప్రతిని ధు లకు ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్ భద్రత అధికారులు సూచించే నియమ నిబంధనలు తప్పక పాటించాలని కోరారు.ప్రయాణ సమయంలో హెల్మెంట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి అని అన్నారు. ఈటూర్ హెల్త్ సబ్ సెంటర్ డాక్టర్ నాజీయ చేసి పి ఆర్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో భీమ్ సింగ్ ఎం ఈ ఓ ప్రభాకర్ ఎస్ ఐ చిరంజీవి కార్యదర్శి అరుణ్ సర్పంచులు బయ్యం సుజాత వెంకన్న ఆకుల బుచ్చిబాబు బుక్క శ్రీను వడ్డే వెంకన్న గుంటకండ్ల రామచంద్రారెడ్డి తరాల కవిత ఆంజనేయులు దోమలపెల్లి సంధ్య గోవర్ధన్ ఉప సర్పంచ్ లు నరేందర్ రెడ్డి వంగూరి అంజయ్య నరాల గోపి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యం



**నాగారం, మేజర్ న్యూస్:** గ్రామీణక్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడం లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందని డిపి వో యాదయ్య అన్నారు.మంగళవారం నాగారం మండల పరిధిలోని నాగారం బంగ్లా గ్రామ పంచాయతీలో సి ఎం కప్ క్రీడల ప్రారంభోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ క్రీడా కారుల నైపుణ్యని వెలికి తీయడం కోసం సీఎం కప్ క్రీడలు నిర్వహిస్తున్నామని అన్నారు.క్రీడా కారులలో గ్రామ స్థాయిలో మట్టిలో మాణిక్యాలు ఉంటాయని అన్నారు. ఆర్థిక కారణాలతో వెనుకబడిపోతున్నారు అని అన్నారు. సి ఎం కప్ క్రీడల ద్వారా జిల్లా రాష్ట్ర స్థాయి వరకు వెళ్ళే అవకా శం ఉందని అన్నారు. ఈఅవకాశాన్ని సద్వినియోగంచేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సిఐ నాగేశ్వరరావు తహసిల్దార్ హరి కిషోర్ శర్మ ఎంపీడీవో భీమ్ సింగ్ ఎస్ ఐ చిరంజీవి ఎం ఈ ఓ ప్రభాకర్ ఏ పి వో రవి కార్యదర్శులు అరుణ మల్లీశ్వర్ చంద్రశేఖర్ సతీష్ నరేష్ భవానీ సర్పంచులు బయ్యం సుజాత వెంకన్న ఆకుల బుచ్చిబాబు బుక్క శ్రీను గుంటకండ్ల రామచంద్రారెడ్డి వడ్డే వెంకన్న తారల కవిత ఆంజనేయులు దోమలపెల్లి సంధ్య గోవర్ధన్ ఉపసర్పంచ్ లు నరేందర్ రెడ్డి వంగూరి అంజయ్య గోపి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్వో ఆకస్మిక తనిఖీ



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో యూపీహెచ్సీ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళ కేంద్రాన్ని సందర్శించారు. డయాలసిస్ యూనిట్, ఫార్మసీ ,ల్యాబ్ ను పరిశీలించారు. హాస్పిటల్ సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిప్యూటీ డీఎంహెచ్వో డా. రాహుల్, డా. షాలిని , డా. దీపక్ పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కుందూరు జైవీర్ రెడ్డి



**హాలియా మేజన్ న్యూస్:** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్త కానమోని గౌతమ్కు పెరలాసిస్తో బాధ పడుతుండగా విషయం స్థానిక నాయకులు తెలియజేయడం తో స్థానిక శాసన సభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి వెంటనే వాళ్ళఇంటికి వెళ్లి పరామర్శించి 20000 రూపాయలు ఆర్థిక సహాయం చేసి వాళ్ళ కుటుంబానికి అండగా వుంటా అని తెలియజేసారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యకుడు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, రిటైర్డ్ హెడమాస్టర్ చందు నాయక్,కానమోని రాజు,తోడేందల రాజాశేఖర్ యాదవ్,సైదా, దండ రాంరెడ్డి,లింగాల మహేష్, సాయి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ భూ సేకరణ వివరాలను వెంటనే సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ ,పంపు హౌస్ లను పరిశీలించారు.ముందుగా బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ చేరుకున్న జిల్లా కలెక్టర్ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు, ఇప్పటివరకు అయిన పనులు, పెండింగ్ భూ సేకరణ,ఇప్పటివరకు భూ సేకరణకుచేసినచెల్లింపులువివరాలను అడిగితెలుసుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు, నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశిం చారు. అనంతరం జిల్లా కలెక్టర్ పంపు హౌస్ ను పరిశీలించి వివరాలను కను క్కున్నారు. రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, డిఇ లు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, ఉన్నారు.